క్లుప్తంగా

ఘనంగా పర్యాటక వారోత్సవం



ఆటో డ్రైవర్లకు యూనిఫాం అందజేస్తున్న డీజిల్‌షెడ్ సీనియర్ డీఎంఈ ప్రమోద్ రులు

గుత్తి: పట్టణంలోని ఫోర్టు రైల్వే స్టేషన్‌లో శనివారం గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే డీజిల్‌షెడ్ సీనియర్ డీఎంఈ ప్రమోద్, జేవీవీ జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఫ్లారెన్స్ దీపా , జెమినీ సురేష్ తదితరులు సుమారు 80 మంది ఆటో డ్రైవర్లకు యూనిఫాం అందజేశారు. గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని వక్తలు కోరారు.

దసరా ఉత్సవాల పుస్తకావిష్కణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్యులు

గుంతకల్లు: పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నరాత్రి ఉత్సవాల పుస్తకావిష్కరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ 10 రోజులపాటు నిర్వహించే ఉత్సవాల్లో ఆలయంలో రోజూ హోమాలు, పూజా కార్యక్రమాలతోపాటు అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిస్తారన్నారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు గోపా జగదీష్, కందూరి కృపాకర్, ఆర్.వెంకటేశ్వర్లు, నరసింహులు, శ్రీనాథ్, ప్రహ్లాద, జగన్ మోహన్, రామాంజినేయులు, ఇల్లూరి కేదార్‌నాథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బల్లా పద్ధతి ద్వారా గేదెకు చికిత్స



గేదెకు చికిత్స అందిస్తున్న పశువైద్య సిబ్బంది

తాడిపత్రి రూరల్: మండలంలోని చుక్కలూరు గ్రామంలో శనివారం బల్లా పద్ధతిలో పశువైద్య సిబ్బంది గేదెకు చికిత్స అందించారు. వివరాలు.. రైతు రాజేంద్రకు చెందిన గేదెకు పిండం అడ్డం తిరిగింది. విషయం తెలిసిన రైతు పశువైద్య సిబ్బందికి సమాచారం అందించారు.పశు వైద్యసిబ్బంది మహ్మద్‌వలి, చలపతి బల్లా పద్ధతి ద్వారా చికిత్స చేసి గేదెకు ప్రసవం చేశారు.

తొండపాడులో ఆలయ గదుల స్వాధీనం

గుత్తి రూరల్: మండలంలోని తొండపాడు బొలికొండ రంగనాథ స్వామి ఆలయంలో ఉన్న వసతి గృహాలు, సభా మందిరాన్ని అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. రంగనాథ స్వామి ఆలయానికి సంబంధించిన 16 వసతి గదులు, సభా మందిరం గతంలో ఆర్యవైశ్య సంఘం ఆధీనంలో ఉండేవి. అయితే దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేషునాయుడు రెండు రోజుల క్రితం ఆలయానికి వచ్చారు. కొన్నేళ్లుగా ఆర్యవైశ్య సంఘం వారి ఆధీనంలో ఉన్నాయని తెలుసుకున్న ఆయన వెంటనే గదులు, సభా మందిరాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. దీంతో ఆలయ ఆవరణలో ఉన్న 16 గదులు, సభా మందిరానికి ఈఓ నాగేంద్రుడు ఆదేశాలతో ఆలయ సిబ్బంది రామకృష్ణ, బాలుమోహన్ తాళాలు వేసి స్వాధీనం చేసుకున్నారు.

జూదరుల అరెస్టు

తాడిపత్రి రూరల్: మండలంలోని కావేటి సముద్రం సమీపంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది జూదరులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.30 వేల నగదును స్వాధీనం చేసుకున్నామని అప్‌గ్రేడ్ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. అందిన సమాచారం మేరకు దాడులు జరిపి తాడిపత్రి పట్టణానికి చెందిన శేఖర్‌నాయుడు, సజ్జలదిన్నెకు చెందిన పెద్దయ్య, హరి, నాగరాజు, గంగాదేవిపల్లి రామక్రిష్ణారెడ్డి, ఆలూరు రాజగోపాల్‌రెడ్డి, వెలమకూరు లింగేశ్వరరెడ్డి, పూలకుంట పెద్దిరాజుపై కేసు నమోదు చేశామన్నారు.

భూమిని ఆన్‌లైన్ చేస్తాం



సూర్యనారాయణ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఆర్డీఓ వసంతబాబు

గార్లదిన్నె: మండలంలోని క్రిష్ణాపురానికి చెందిన సూర్యనారాయణ ఆత్మహత్య చేసుకోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాగులో ఉన్న భూమిని ఆన్‌లైన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డీఓ వసంతబాబు తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీఓ తనిఖీ చేసి సూర్యనారాయణ సోదరులకు సంబంధించి భాగ పరిష్కారాల వివరాలు కుటుంబ సభ్యులతో ఆరా తీశారు. సూర్యనారాయణ సాగు చేసుకుంటున్న భూమిలో ఒక ఎకరా భూమి ఆన్‌లైన్ చేయడానికి ఎటువంటి ఇబ్బందులు లేవని, ఆయన సోదరులతో స్టేట్ మెంట్ రికార్డు చేసి త్వరలోనే మ్యూటేషన్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామన్నారు. తహసీల్దార్ ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాబూ.. నీచ రాజకీయాలు మానుకో



గుంతకల్లులోని శ్రీవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న శివరామిరెడ్డి తదితరులు



శింగనమల మండలం నాయినవారిపల్లిలో మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు తదితరులు



తాడిపత్రిలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

- మతాల మధ్య చిచ్చు పెట్టడం సిగ్గుచేటు
- తిరుమల పవిత్రతను దెబ్బతీయొద్దు
- చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ శ్రేణుల ధ్వజం

తిరుమల పవిత్రత, లడ్డూ ప్రసాదం విశిష్టత, వేంకటేశ్వర స్వామి వైభవాన్ని అపవిత్రం చేసేలా ప్రవర్తిస్తున్న సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు కోరాయి. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని ఆలయాల్లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు శనివారం పూజలు చేశారు. చంద్రబాబు పాపాలకు ప్రక్షాళన కలిగించాలని వేడుకున్నారు.

గుంతకల్లుటౌన్: తిరుమల పవిత్రత, శ్రీవారి ప్రసాదం విశిష్టతను దెబ్బతీసేలా సీఎం చంద్రబాబు చేస్తున్న నీచ రాజకీయాలను మానుకోవాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి హితవు పలికారు. చంద్రబాబు పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు శనివారం వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలతో చెలగాటమాడుతున్న చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని, కల్తీ హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరుతూ శ్రీవారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి 101 టెంకాయలను సమర్పించారు. ఆలయం బయట ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తిరుమల పవిత్రను చంద్రబాబు దెబ్బతీశారని, నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వును వాడారంటూ అపవాదు వేశారని ఆయన మండిపడ్డారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి తప్పుడు వ్యాఖ్యలు చేశారని ఆయన నిప్పులు చెరిగారు. శ్రీవారిని అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధిపొందాలనుకోవడం సిగ్గుచేటన్నారు. కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలన ఘోరంగా వైఫల్యం చెందిందని, ప్రజల నుంచి వ్యతిరేకత పెరిగిన నేపథ్యంలో వారి దృష్టి మరల్చడానికి మీడియాను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలకు ఒడిగట్టారన్నారు. లడ్డూప్రసాద విషయంలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవానీ, వైస్‌చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్తీ నాయకులకు బుద్ధి చెప్పాలి

హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్న కల్తీ రాజకీయాలకు పాల్పడుతున్న కూటమి పాలకులను శిక్షించాలని శ్రీవేంకటేశ్వరస్వామి వారిని వేడుకున్నట్లు నైరుతిరెడ్డి తెలిపారు. కల్తీ నెయ్యి విషయంలో సిట్‌తో కాకుండా సీబీఐతో విచారణ చేయించాలని ఆమె డిమాండ్ చేశారు.

కూటమి కుట్రల నుండి తరుమలను కాపాడండి

గుంతకల్లు రూరల్: కూటమి కుట్రల నుండి తిరుమలను కాపాడాలని, చంద్రబాబు చేస్తున్న ఆరోపణల వల్ల తిరుమల ప్రతిష్టకు అంటిన మసక తొలగిపోవాలని కోరుకుంటూ వైఎస్సార్సీపీ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు వై.రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో శనివారం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

శివాలయంలో పూజలు

గుత్తి: ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ గుత్తిలో వైఎస్సార్ సీపీ శ్రేణులు శనివారం శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గురుప్రసాద్ యాదవ్, రాజ్‌కుమార్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లయ్య యాదవ్, జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు సీపీ రంగారెడ్డి, కౌన్సిలర్లు వాల్మీకి శివ, వరదరాజులు, నరేష్, ఫరూక్, కేవీ రమణ, నాయకులు రంగస్వామి, జీపు రమణ, రాము, విశ్వనాథ్ రెడ్డి, నారాయణస్వామి, రమేష్ రెడ్డి, నాగప్ప, డీలర్ పులెప్ప, పెద్దపులెప్ప, షఫీ, మల్లి, వెంకటరాముడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'రాద్ధాంతం మానుకోండి'

పామిడి: తిరుమల తిరుపతి దేవదేవుడు శ్రీవారి లడ్డూ విషయంలో రాజకీయ పార్టీలు రాద్ధాంతం మానుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు హితవు పలికారు. శనివారం పామిడిలో ఆయన స్వామి లడ్డూ రాద్ధాంతంపై మాట్లాడారు. పాలన వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రకు ప్రభుత్వం ఫుల్‌స్టాప్ పెట్టాలన్నారు.

లడ్డూ వ్యవహారంలో కుట్ర

తాడిపత్రి అర్బన్: ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, మహిళా కార్యదర్శి పేరం స్వర్ణలత, నాయకులు, కౌన్సిలర్లు ఫయాజ్‌బాషా, కొనుదుల అంబిక తదితరులు చింతల వెంకటరమణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన స్వార్థ రాజకీయాల కోసం తిరుమల ప్రవిత్రతను, ప్రసాదాన్నీ రాజకీయ కోసం అపవిత్రం చేశాడని మండపడ్డారు. లడ్డు కల్తీ వ్యవహారంలో కుట్ర కోణం దాగుందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు పేరం ఆది, చవ్వా రాజశేఖర్‌రెడ్డి, నాగరాజు, కేశవరెడ్డి,శివారెడ్డి, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి, ఆయన సతీమణి, 22వ వార్డు కౌన్సిలర్ కొనుదుల అంబికతో కలిసి స్థానిక బుగ్గ రామలింగేశ్వరస్వామి, చింతల వెంకటరమణస్వామి, పుట్లూరు రోడ్డులోని అభయాంజనేయ స్వామి, మండలంలోని ఓబులేసుకోన, ఆలూరు రంగనాథస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

చెన్నకేశవాలయంలో పూజలు

యాడికి: ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి తదితరులు చెన్నకేశవ స్వామిని కోరారు. శనివారం మాజీ సీఎం జగనన్న ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి దేవాలయంలో బొంబాయి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో, రాయలచెరువులోని చెన్నకేశవ స్వామి ఆలయంలో వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పూజలు చేశారు. యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, నగరూరు, తూట్రాళ్లపల్లె, లక్షుంపల్లి సర్పంచులు రుక్మాంధ రెడ్డి, సంజీవరాయుడు, పద్మనాభరెడ్డి, కొట్టే వెంకటరామిరెడ్డి, తలారి నాగేష్, శివయ్య, వేలూరు జగదీశ్వర నాయుడు, రవికాంత‌చౌదరి, ప్రసాద్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, శివకేశవరెడ్డి, నాగేంద్రరెడ్డి, వెంకటరామిరెడ్డి, సాంబశివుడు, రసూల్, కోనా జగదీశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: మండలంలోని చిన్న పప్పూరు గ్రామ శివారులో వెలసిన సత్యనారాయణ స్వామి క్షేత్రంలో శనివారం వైఎస్సార్ సీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని పూజలు కోరారు.

చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు స్వామీ..

శింగనమల: తిరుమల పవిత్రత, శ్రీవారి ప్రసాదం విశిష్టతను మంటగలిపిన సీఎం చంద్రబాబు పాపాలను ప్రక్షాళన గావించాలని మండలంలోని నాయనవారిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నియోజకర్గ సమన్వయకర్త వీరాంజనేయులు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గెలిచిన వంద రోజులకే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీద అనేక ఆరోపణలు చేస్తూ, ప్రజలను మభ్య పెట్టాలని చంద్రబాబు చూస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడం దారుణమన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, వరద బాధితులను ఆదుకోలేక , వైఫల్యాలను పక్క దారి పట్టించుకోవడానికీ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, మండల కన్వీనర్ బాలకృష్ణ, సర్పంచ్‌లు వెంకటరాముడు, ఆదినారాయణ, వైస్ ఎంపీపీ నరసింహులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

యల్లనూరు: తిరుమల పవిత్రత, ప్రసాద విశిష్టతను సీఎం చంద్రబాబు అపవిత్రం చేశాడని శనివారం జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి వెన్నపూసపల్లి, గొడ్డుమర్రి గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: మండలంలోని యర్రగుంట్ల, సంజీవపురం గ్రామాల్లోని ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, రుషీశ్వర్‌రెడ్డి, నాగేంద్ర, వెంకటసుబ్బారెడ్డి, పురుషోత్తంరెడ్డి, రామక్రిష్ణ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



గుత్తిలోని శివాలయం వద్ద మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



గుంతకల్లు మండలం కసాపురంలో మాట్లాడుతున్న నాయకులు



పెద్దపప్పూరు మండలం అశ్వత్థంలో పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



యాడికి చెన్నకేశవస్వామికి పూజలు చేస్తున్న బొంబాయి రమేష్ నాయుడు



గార్లదిన్నె మండలం యర్రగుంట్లలో చంద్రాయుడుస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు



తాడిపత్రి చింతల వెంకటరమణస్వామి ఆలయంలో సతీసమేతంగా పూజలు నిర్వహిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొణుదుల రమేష్‌రెడ్డి



యల్లనూరు శివాలయంలో పూజల్లో పాల్గొన్న జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి



బుక్కరాయసముద్రంలో మాట్లాడుతున్న స్పెషలాఫీసర్ శ్రీదేవి



తాడిపత్రిలో అవగాహన కల్పిస్తున్న డీఈ వెంకటసుబ్బయ్య, ఏఈ సంధ్య



గుత్తిలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా

బుక్కరాయసముద్రం/తాడిపత్రి రూరల్/గుత్తి/పామిడి/పెద్దవడుగూరు/యల్లనూరు: పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని మండల స్పెషలాఫీసర్ శ్రీదేవి సూచించారు. శనివారం బుక్కరాయసమ్రుం మండల కేంద్రంలో ఇళ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకునే వారికి బిల్లులు చెల్లించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. 2025, మార్చి లోపు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోత్స్న, ఐకేపీ ఏసీ మద్దిలేటి, ఈఓఆర్డీ దామోదరమ్మ, హౌసింగ్ ఏఈ రాజశేఖర్‌రెడి పాల్గొన్నారు.

- తాడిపత్రి మండలంలోని ఆర్టీటీ కాలనీలో శనివారం ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మున్సిపల్ డీఈ వెంకటసబ్బయ్య, హౌసింగ్ ఏఈ సంధ్య మాట్లాడుతూ ఆర్టీటీ కాలనీ, యర్రగుంటపల్లి, సజ్జలదిన్నెలలో జగనన్న హౌసింగ్ కింద దాదాపు 600 ఇళ్ల పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. హౌసింగ్, మెప్మా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- గుత్తి పట్టణంలోని నేమతాబాద్ లే అవుట్‌లో శనివారం మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమానికి సంబంధించిన మహాసభ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా మాట్లాడుతూ మున్సిపాలిటీలోని నాలుగు లే అవుట్లలో అర్ధంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
- పామిడి పట్టణ హౌసింగ్ లేఔట్‌లో శనివారం మన ఇల్లు- మన గౌరవం పథకంపై శనివారం లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హౌసింగ్ డీఈ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ ఎన్.శ్రీధర్ మూర్తి, ఈఓఆర్డీ బీవీ శశికళ మాట్లాడారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సంపత్, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరి, మాజీ ఎంపీటీసీ బొల్లు శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ సిబ్బంది, టీడీపీ నేతలు, పాల్గొన్నారు. - పెద్దవడుగూరు మండల కేంద్రంలోని జగన్నన్న కాలనీలో లబ్ధిదారులతో మండల స్పెషలాఫీసర్ జిల్లా ఒకేషనల్ విద్యాధికారి వెంకటరమణనాయక్, తహసీల్దార్ ఉషారాణి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సూర్యనారాయణ, హౌసింగ్ ఏఈ నెట్టికంటయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.
- యల్లనూరు మండలంలోని బుక్కాపురం సచివాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలను మార్చి 31లోగా పూర్తి చేసుకోవాలని తహసీల్దారు నాగరాజు , ఈఓఆర్డీ విజయశేఖర్‌నాయుడు సూచించారు. ఎంపీపీ గంగాదేవి, సర్పంచు లక్ష్మిదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న హెచ్ఎం, పీడీ

పామిడి: మండలంలోని ఖాదర్‌పేట జడ్పీహైస్కూల్‌కు చెందిన ప్రతిభావంత టెన్త్ విద్యార్థి ఎం.సుదర్శన్‌ను శనివారం ఇన్‌చార్జ్ హెచ్ఎం బీ సరిత, పీడీ ఎస్ శిరీషా అభినందించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ మీట్ అండర్-17 విభాగం లాంగ్‌జంప్ పోటీల్లో సుదర్శన్ తన అత్యుత్తమ ప్రతిభతో రెండోస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఈసందర్భంగా వారు తెలిపారు. అలాగే గుంతకల్లులో జరిగిన నియోజకవర్గస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో స్థానిక టీసీ హైస్కూల్ క్రీడా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. అండర్-17 బాలుర సీనియర్ విభాగంలోని ఖోఖో పోటీల్లో నితీష్‌రెడ్డి, మహేంద్ర ఆచారి, మంజునాథ్, మనోజ్‌కుమార్, సూర్యనారాయణ విన్నర్స్‌గా నిలిచారు. అండర్-14 బాలుర జూనియర్ విభాగంలోని ఖోఖో పోటీల్లో అక్బర్ ఉద్దీన్, గౌతమ్, షర్మాస్‌వలి, రవీంద్ర, సర్వరాజ్ విన్నర్స్‌గా నిలిచారు. కబడ్డీ సీనియర్స్ విభాగంలో నవీన్, గంగాదేవి, పద్మశ్రీ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ రామకృష్ణ తెలిపారు.

1500 ఓటర్లుంటే రెండు పోలింగ్ కేంద్రాలు



రాజకీయ నాయకులతో మాట్లాడుతున్న తహసీల్దార్ బ్రహ్మయ్య

శింగనమల: నియోజకవర్గంలో ఏ పోలింగ్ కేంద్రం లోనైనా 1500 ఓటర్లు దాటితే , రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్‌వీ నారాయణ, చెన్నకేశవులు, రవికుమార్ నాయక్, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు భంగం కలిగించొద్దు

పెద్దవడుగూరు/తాడిపత్రిరూరల్: ఫ్యాక్షన్ గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే సహించబోమని తాడిపత్రి డీఎస్పీ రామకృష్ణుడు, యాడికి రూరల్ సర్కిల్ సీఐ రామసుబ్బయ్య హెచ్చరించారు. శనివారం పెద్దవడుగూరు మండలంలోని అప్పేచర్ల, క్రిష్టిపాడు గ్రామాల్లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాల్లోని పికెట్ ఏర్పాటు చేసిన ప్రాంతాలను పరిశీలించారు. గ్రామాల్లో గొడవలు సృష్టించడానికి రెచ్చగొట్టేవారిని గుర్తించి, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. వారి వెంట ఎస్ఐ చిన్నరెడ్డప్ప, సిబ్బంది ఉన్నారు. అలాగే తాడిపత్రి మండలంలోని యుగుడూరులో దొంగతనానికి గురైన రెండు ఇళ్లను శనివారం డీఎస్పీ రామకృష్ణుడు పరిశీలించారు.

విద్యార్థిని అదృశ్యం

యల్లనూరు: విద్యార్థిని అదృశ్యంపై శనివారం కేసు నమోదైంది. వివరాలు.. మండలంలోని దంతాలపల్లికి చెందిన హేమ తాడిపత్రిలోని ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. అనారోగ్యంతో ఇంటికి వచ్చి, కనిపించకుండా పోయిందని ఎస్ఐ రాంప్రసాద్ తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బాలిక మిస్సంగ్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సంక్షిప్త వార్తలు

ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరి

గుత్తి రూరల్: రైతులు తప్పకుండా ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని గుత్తి డివిజన్ ఏడీఏ వెంకట్రాముడు సూచించారు. మండలంలోని పి.ఎర్రగుడి గ్రామంలో ఈ-క్రాప్ బుకింగ్‌ను ఏడీఏ శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ-కేవైసీ, ఈ-క్రాప్ బుకింగ్ చేయించని రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించవన్నారు. కార్యక్రమంలో వీఏఏ, వీహెచ్ఏలు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

పుట్లూరు: మండలంలోని మడుగుపలి సచివాలయాన్ని శనివారం మండల ప్రత్యేక అధికారి ఆంజనేయులు, ఎంపీడీఓ యోగానందరెడ్డి తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

పామిడి: పట్టణంలోని నాగిరెడ్డి కాలనీ ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో శనివారం 2024-25 సంవత్సర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అవార్డు గ్రహీతలు రంగనాథం(1వ వార్డు, పామిడి), రాణి సంయుక్త (నాగిరెడ్డి కాలనీ ఎంపీపీ స్కూల్, పామిడి), రఫీ ఉద్దీన్ (రామగిరి యూపీ)ను ఎస్టీయూ ఆధ్వర్యంలో సత్కరించారు. సంఘం నాయకులు నాగభూషణం, రామక్రిష్ణ, శ్రీనివాసులు, రామాంజనేయులు, చంద్రశేఖర్, కుళ్లాయప్ప, రూపా భవాని, సుభాషిణి, అరుణమ్మ పాల్గొన్నారు.

మున్సిపల్ డీఈ బదిలీ

తాడిపత్రి రూరల్: తాడిపత్రి మున్సిపల్ డీఈ వెంకటసుబ్బయ్యనను శనివారం బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న రాంప్రసాద్‌రెడ్డిని తాడిపత్రికి బదిలీ చేశారు. అలాగే వైఎస్సార్ జిల్లా పులివెందుల, శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపాలిటీలో ఏఈలు పనిచేస్తున్న ఏక్‌నాథ్, నాగేంద్రను తాడిపత్రి మున్సిపాలిటీకి బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

వేరుశనగలో పంట కోత ప్రయోగం

గార్లదిన్నె: మండల కేంద్రంలో ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన వేరుశనగ పంటలో శనివారం వ్యవసాయ అధికారులు పంట కోత ప్రయోగాలు చేశారు. ఏఓ సోమశేఖర్ మాట్లాడుతూ గార్లదిన్నెలో రాజేశ్వరి పొలంలో పంట కోత ప్రయోగం చేయగా ఎకరాకు 1.920 కిలోల దిగుబడి వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఓ రాజ్యలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

రహదారి విషయంలో ఘర్షణ

యల్లనూరు: మండల కేంద్రంలోని పాతపేటలో దాదుబాషా , కొండప్ప ఇంటి ముందు రహదారి విషయంపై శనివారం ఘర్షణ పడ్డారని ఎస్ఐ రాంప్రసాద్ తెలిపారు. కొండప్ప మనవడు దాడి చేయడంతో దాదుబాషా తలకు తీవ్ర గాయమైంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కేజీబీవీ విద్యార్థినులకు అభినందన

పుట్లూరు: మండలకేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులను శనివారం మండల ప్రత్యేక అధికారి, వయోజన విద్య డీడీ ఆంజనేయులు అభినందించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఉపయోగపడని వస్తువులు, కాగితాలను వినియోగించి అందమైన కళారూపాలను తయారు చేసి ప్రదర్శించారు. కళారూపాల తయారీపై శిక్షణ అందించిన ఒకేషనల్ ఉపాధ్యాయురాలు మునిలక్ష్మిని అధికారులు అభినందించారు. ఎంపీడీఓ యోగానందరెడ్డి, ఈఓఆర్డీ ఆనంద్ ప్రసాద్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

గుంతకల్లు/గుంతకల్లు టౌన్/గుత్తి: గుంతకల్లు, గుత్తి పట్టణాల్లో శనివారం భగత్‌సింగ్ జయంతి ఘనంగా నిర్వహించారు. గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో, బస్టాండ్ సర్కిల్‌లో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గుత్తిలోని భగత్ సింగ్ విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు.

ఘనంగా బధిరుల దినోత్సవం



ఫాదర్ ఫెర్రర్ విగ్రహం ఎదుట స్పెయిన్ బృందం



ర్యాలీ నిర్వహిస్తున్న బధిర విద్యార్థులు

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ బధిరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా సిద్దరాంపురం రోడ్డు సమీపాన ఉన్న ఆర్డీటీ కార్యాలయం నుంచి బధిర విద్యార్థులు ఆర్టీసీ బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి స్పెయిన్ బృందం పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతపురం బధిర విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ శ్రీదేవి, ఎంపీడీఓ తేజోత్స్న, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ శరత్ బాబు, జిల్లా వికలాంగుల సహాయ సంచాలకులు అబ్దుల్ రసూల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎర్రిస్వామి, వికలాంగుల శాఖ డైరెక్టర్ రఫిక్, ఆర్డీ లక్ష్మణ్‌రావు జులేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.